# టాప్ సీక్రెట్

కెవియల్ నరసింహా శాస్త్రి

(మోడల్ : కల్పన

ఫోటో: జి. రామచంద్రరావు)

దంపతుల మధ్య రహస్యాలనేవేవీ ఉండ రాదని ఒక అభిప్రాయం. కాని ఎంత సన్నిహితులయిన భార్యాభర్తలైనా కొన్ని విషయాలను చెప్పుకోలేరని నేను అనుకుంటూ ఉంటాను.

భార్యాభర్తల మధ్య అబద్ధాలు మాత్రం ముద్దుముచ్చటలంతటి నిత్యకృత్యం. నిజం చెప్పాలనిపించినా అపార్థాలకు చోటుంటుందేమోనని భయం పీడిస్తూ ఉంటుంది ఉభయులకీ. మబ్బులేవీ లేని రోజున 'ఇక్కడ వాన కురిసినట్టులేదే' అంటూ వస్తాడు భర్త రాత్రి పది గంటలకి 'సెంటర్లో ఎంత వాననీ' అని అభివర్ణిస్తూ అభినయిస్తుంటే నిజం కాబోలనుకుంటుంది భార్య. 'ఇవాళ శనివారం కాకపోయినా ఎంత రష్ అనుకున్నారూ' అంటుంది భార్య. కిరాణాకని వెళ్ళి మ్యాటినీకూడా చూసి వచ్చి.

భార్యని అనుమానించటం అనేది ఇతిహాస కాలం నుండీ వస్తున్నదే. ఉత్తి అనుమానాలకు లోనయి కొంపలు కూల్చుకున్న వాళ్ళనేకమంది. అనుమానం నిజమైతే ఏమవుతుంది?

* * *

ఇంకా నా పెళ్ళి రెండు రోజులుందనగా పోస్ట్‌లో ఓ శ్రేయాభిలాషి ఉత్తరం వచ్చింది. నేను పెళ్ళి చేసుకోబోతున్న అమ్మాయి శీలానికి శీలలు ఊడిపోయాయని దాని సారాంశం.

నేను ఆసాంతం చదివి నవ్వుకున్నాను.

నిజంగా శ్రేయోభిలాషి అయితే ఇంటికి వచ్చి చెప్పవచ్చుగా. ఇలాంటివంటే నాకు నమ్మకం లేకపోగా పెద్ద చిరాకు.

"ఈ పెళ్ళి జరగాల్సిందే" అన్నాను.

"అదికాదురా తెలిసి తెలిసి...." అంటూ నాన్న, 'అలాంటి సంబంధం గడప తొక్కటానికి వీల్లే'దంటూ అమ్మ మొదలుపెట్టారు.

"ఇంతా ఏర్పాటు చేసి మానుకుంటే ఆ అమ్మాయికి అభాసుతో పాటు మనకి అపకీర్తి రాదా? నిజానిజాలు మనకు తెలీదు. ఇవన్నీ ముందే చూసుకోవాలి. అయినా ఈ ఉత్తరాలు ఎవరో కిట్టని వాళ్ళు చేసే పనులు" అని మావాళ్ళకు నచ్చచెప్పి ఒప్పించాను.

ఇందుమతి పెళ్ళికూతురై, ఆతర్వాత శోభనపు పెళ్ళికూతురై నేను పనిచేస్తున్న విజయవాడ వచ్చేసింది.

ఇందులో పల్లెటూరి అమాయకత్వమంతా ప్రతిబింబించేది పట్నంలో అన్నీ ఆమెకు వింతలే.

మాకు కొత్తకాపురం.

'జగతిన ఉన్నది మనమిద్దరమే' అనుకుని హత్తుకుపోతూ గడిపేస్తున్నాం.

సిన్మాలు షికార్లు!!

ఓరోజున 'ముత్యాల ముగ్గు' సినిమాకెళ్లాం. అందులో శ్రీధర్, సంగీతల పెళ్ళి, పడవ ప్రయాణం ఘట్టాలు, ఇంకా కళ్ళముందు కదలాడుతున్న మా పెళ్ళిని తలపింపజేశాయి. సజ్జాద్ హుస్సేన్ మాండలిన్ వాయించిన సైలంట్ దృశ్యాలు ఊపిరిబిగపట్టుకునిచూశాం. కొంచెం దగ్గరకు జరిగి.

ఆ తర్వాత శ్రీధర్ సంగీతని అనుమానించిన సీన్‌తో నా మనసు కకావికలయింది. ఇద్దరూ ఆఖరున కలిసిపోయి గ్రూప్ ఫొటో దిగాక. హృదయాలు తేలికై బయటకు వచ్చాము.

ఇంటికి వచ్చి భోజనాలు ముగించి, శయనాగారాన్ని అలంకరించాం.

ముత్యాల ముగ్గు ముచ్చట్లు కొంతసేపు సాగాయి.

భార్యను భర్త అనుమానించటంపై నాకున్న ఉదాసీనతను ఇందుకు చెప్పాలని ప్రయత్నిస్తూ "మన పెళ్ళిజరగక ముందు ఎవరో శ్రేయోభిలాషినంటూ ఓ ఉత్తరం రాశాడు. అందులో నువ్వు మంచిదానివి కాదనీ...." అని ఆగాను.

ఇందు మౌనంగా వింటోంది.

"....నీకు ఎవరితోనో అక్రమ సంబంధం ఉన్నదని, రెండుసార్లు నెలతప్పావని, మీవాళ్ళు గుట్టు చప్పుడు కాకుండా ఎబార్షన్ చేయించారనీ ఉంది. నువ్వెవరినో ప్రేమించావనీ, వాడిని మోసంచేశావనీ ఉంది. నేను నమ్మలేదనుకో. మావాళ్ళు గొడవ పెట్టినా. నచ్చచెప్పి నీమెళ్ళో తాళికట్టాను" ఆపాను ఇందుని సూటిగా చూస్తూ.

ఉన్నట్టుండి—

ఇంకా నా పెళ్ళి రెండు రోజులుందనగా, పోస్ట్‌లో ఓ శ్రేయోభిలాషి ఉత్తరం వచ్చింది. నేను పెళ్ళి చేసుకోబోతున్న అమ్మాయి శీలానికి శీలలు ఊడిపోయాయని సారాంశం.....



"అందులో కొంత నిజం లేకపోలేదు". అంది ఇందుమతి.

అదిరిపడ్డాను !

ఇంకా.... భయం భయంగా 'మీరుకాబట్టి వాటిని నమ్మలేదు. లేకపోతే నాజీవితం ఏమై పోను ?' అంటూ నామీద పదింతలు గౌరవం పెంచుకుంటుందన్న ఉద్దేశ్యంతో ఆ ఉత్తరం సంగతి చెప్పాను.

కాని, ఇదేమిటి ?

'ఏమిటి కథ' అని నేనెట్లా అడగను.

అసలు తేరుకోలేకపోయాను.

"ఆ శ్రేయోభిలాషి బహుశా మాబావే అయ్యుంటాడు," అంది ఇందు.

వింటున్నాను,

ఇదేమిటి. ఇంకా చాలా వినాలి !

"మా బావకి నామీద కోపం"

"ఎందుకు" గొంతు పెగల్చుకున్నాను.

"తన్ని పెళ్ళి చేసుకోలేదని"

"మరతన్ని ఎందుకు పెళ్ళి చేసుకోలేదు' తెలివి తక్కువ ప్రశ్నే అయినా కారణం కోసం అడక్క తప్పలేదు.

"చెప్పమంటారా" అంటూ నవ్వింది ఇందు.

మరో సమయంలో అయితే, ముత్యాలు ఏరుకునే వాణ్ణి కాని. ఇప్పుడు పేరు. ఓ పక్క వొళ్లు మండిపోతోంది.

"చెప్పమని కాదూ, అడుగుత" కొంచెం కటువుగానే అన్నాను

'మాబావనీ నన్నూ పుట్టినప్పుడే 'మొగుడూ పెళ్ళాం' అన్నారు. ఒకరంటే ఒకరు ఇష్టంగా ఉండేవాళ్ళం...."

"అయితే.... తర్వాత ...." తొందరపడి సాగాను.

"ఓసారి వయసు వేడిలో నేను బావ, తొం దరపడ్డాం. కాని....కాని ఉత్తరంలో రాసినట్లు నాకు నెలతప్పలేదు. తప్పదు కూడా."

"ఎంచేతో...." వ్యంగ్యంగా అడిగాను. కుటుంబనియంత్రణ సాధనాలు వాడారేమో నన్న శంకతో.

"బావ మగాడు కాదు"

మళ్ళీ అదిరిపడ్డాను !!

నేను పెళ్ళికి ముందు ఏమాత్రం అడ గొడవలేనివాణ్ణి. అసలు అరకం ఆలోచనలే వచ్చేవికాదు నాలాటి స్త్రీసుఖం ఎరుగనివాడికి ఇలాటి అగని లభించిందేం. ఖర్మ !

పెద్దవాళ్ళు అన్నారు కదా అని ప్రేమా యణం సాగించారుట. ప్రేమలోపడాం కదా అ! ఆకాస చీకటితప్పు చేశారుట ఇంతకీ వాళ్ళబావ మగాడే కాదట

ఆ ఉత్తరం అక్కసుకొద్దీ వాడు రాశాడని రిపెట్టుకున్నా. నాకన్నా ముందే ఇందు ప్రేమ రుచి చూసిన బావగాడు....వాణ్ణితలచు కుంటేనే....

ఎలా భరించటం ?

భరించక ఏమిటి చెయ్యటం ?

విడాకులా ?

ఇద్దరం బతికుండి 'విడో'లం కావాలి.

రెండో పెళ్ళి. ఛీ, ఛీ

# స్నేహలత



ఉమేష్ కుమార్

కలంస్నేహం, సినిమాలుచూడడం పత్రికలు చదవడం ఇష్టాలు.

ట్రాన్సిట్ కాలనీ, బార్ 17/133, పంత్‌నగర్. ఘట్కోపర్ (ఈస్ట్), (ఎమ్. ఆర్.). బొంబాయి-400075.

• ఎన్. రామప్రసాద్

వయసు 18 సం. ఇంజనీరింగ్ మొదటి సం. సినిమాలు చూడటం, క్రికెట్ ఆడటం, నవలలు చదవటం హాబీలు కేరాఫ్. నరసింహకుమార్, రూమ్. నెం. 7 ఓల్డ్ హాస్టల్, ఆర్ యు.సి.ఇ హెచ్. బెంగుళూరు.

• ఎం. ప్రసాద్

వయసు 24 సం క్రికెట్ ఆడటం, పత్రికలు చదవటం, కలంస్నేహం హాబీలు 1852205. ఓల్డ్‌బ్లాక్ 3114, బి. హెచ్. ఇ. ఎల్. హైదరాబాద్. 500032.

• టి శ్రీనివాసరావు

వయసు 22 సం బి.కాం. ఫొటోగ్రఫీ. సినిమాలు చూడటం. కలంస్నేహం హాబీలు. మంజునాథకృప. రవివర్మ వీధి. శివమొగ్గ పోస్టు. జిల్లా 577201.

• బి. అంజయ్య

ఎల్ ఇ ఇ. ఫైనల్. కవితలు, కథలు వ్రాయడం. పుస్తకాలు చదవడం. కలంస్నేహం హాబీలు. రూమ్ నెం 4. గవర్నమెంటి పాలిటెక్నిక్ హాస్టల్. నిజామాబాద్-503002

• ఎ. హరిదాసు

వయసు 16 సం. ఇంటర్ మొదటి సం. చిత్రలేఖనం. చెస్ ఆడటం. కలంస్నేహం హాబీలు. ఇంటి నెం. 18.5.231. అలియాబాద్, హైద్రాబాద్-500253.

• ఎం ప్రసాద్

వయసు 20 సం. ఎస్.ఎస్.సి. నవలలుచదవటం, పత్రికలుచదవటం సినిమాలు చూడటం, పాటలుపాడటం, కలంస్నేహం హాబీలు. ఇంటి. నెం. 6-7-580/86. ఎం.సి. హెచ్. కాలనీ న్యూ బోయిగూడ. సికింద్రాబాద్-3

• కె. రాధాకృష్ణమూర్తి

వయసు 22 సం. బి కాం. మూడవ సం. నవలలు చదవటం, సినిమాలు చూడటం, పత్రికలుచదవటం హాబీలు. కేరాఫ్. కె మురళీకృష్ణ, రామమందిరం వీధి, గవర్నర్ పేట్. విజయవాడ-2.

• కె. రాములు

వయసు 22 సం. వామపక్షరాజకీయాలు. కలంస్నేహం హాబీలు. కేరాఫ్. ఎ.పి.ఎస్ ఆర్ టి.సి. బుక్ స్టాల్, మిర్యాలగూడ 508207.

• గోపి

వయసు 72 సం. సినిమాలు చూడటం. ఆటలు ఆడటం. కామెంటరీ వినటం. కలంస్నేహం హాబీలు. 12-7-85/వి/1 న్యూ మెట్టుగూడ. సికింద్రాబాద్-500017

• వి. రాఘవేందర్‌స్వామి

వయసు 19 సం. సుగర్ టెక్నాలజీ. ద్వితీయ సం. రేడియోవినటం, కవితలు రాయటం. పుస్తకాలు చదవటం కలంస్నేహం హాబీలు. రూమ్. నెం. 10. పాలిటెక్నిక్ హాస్టల్ నిజామాబాదు.

• కె మీరా

ఫొటోగ్రఫి. పాప్‌మ్యూజిక్, కార్ డ్రైవింగ్ హాబీలు. కేరాఫ్. డా. కె.పి. రెడ్డి. ఎస్.వి. పటేల్‌రోడ్, కృష్ణ కళామందిర్ వద్ద. వరంగల్-506017.

• జి. శ్రీనివాస్

వయసు 20 సం. బి. ఏ. ద్వితీయ ఫొటోగ్రఫీ. చిత్రలేఖనం, కలంస్నేహం హాబీలు. కేరాఫ్. మూర్తి స్టూడియో. ఎం.జి. రోడ్, విజయనగరం-531202.

• సలీంఖాన్

వయసు 19 సం. బి యస్సీ చిత్రలేఖనం, సినిమాలు చూడటం. కలంస్నేహం హాబీలు కేరాఫ్. బి నూకరన్న ఇంటి. నెం. 1-5-1 పై అంతస్తు కొండాయిపాలెం. కాకినాడ-3.

## స్నేహానికి సుస్వాగతం

స్నేహలత శీర్షికలో ఫోటోలు కూడా ప్రచురించాలనే పాఠకుల కోరికను పురస్కరించుకుని ఈ శీర్షికను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాము.

ఫోటోల ప్రచురణకై ఉత్సాహపడేవారు 'ఆంధ్రభూమి సచిత్ర వార పత్రిక'కు ఒక సంవత్సర చందా ( 54 ) కట్టవలసి వుంటుంది: అయితే తమ వివరాలతో పాటు 1. మనియార్డరు రసీదు 2. (క్రింది) కూపన్‌ని కూడా జత చేసి పంపించాలి.

స్నేహలతకు వచ్చే వేలాది ఉత్తరాలను దృష్టిలో వుంచుకుని 'కూపన్' పద్ధతి ప్రారంభించాము. మామూలుగా ఈ శీర్షికలో పాల్గొనదలచిన వారు కూడా ఈ క్రింది 'కూపన్'ను తమ వివరాలతో పాటు విధిగా జతచేసి పంపించగోర్తాము.

—ఎడిటర్

- - - - - - -

ఎడిటర్,

ఆంధ్రభూమి.

సచిత్ర వారపత్రిక.

స్నేహలత శీర్షికలో నా వివరాలు ప్రచురించగోర్తాను ఈ శీర్షికను స్నేహంకోసం తప్పితే వేరే ఏ విధంగానూ దుర్వినియోగం చెయ్యనని హామీ ఇస్తున్నాను.

సంతకము.

---

నో, విడాకులు నో, నో ;

ఇంకానయం. చెప్పింది .... చెప్పకపోతే అసలు గొడవ లేదుగా....

అమాయక ఇందుని అర్ధంచేసుకునే విశాల హృదయం నాకు ఉందా ?

'ఉంద'ని గుండె చెప్పింది.

ఇందు నన్ను మనసారా ప్రేమించింది. అది నిజం. అందుకే భర్తకు చెప్పకూడని పరమరహస్యాన్ని దాచుకోకుండా చెప్పేసింది.

నేను ఇందుని ప్రేమించాను.

ఆమెలేకుండా బ్రతకలేను

ఇది నా బలహీనత కాకపోయినాభవిష్యత్తు:

అప్రయత్నంగానే ఇందుమతిని కౌగిలిలోకి తీసుకున్నాను.

*

ఆ ఉత్తరం గురించి అడక్కుండా వుంటే బాగుండేదనిపిసుంది అప్పుడప్పుడు. ఇందు మాత్రం తను పెళ్ళికి ముందు జరిపిన ప్రేమ కలాపం గుర్తులేనట్లు నాతోనే అన్నీగా ఉంటోంది.

నేను మాత్రం గుర్తుపెట్టుకుని ఏం సాధించాలి ?

కాలక్రమంలో రోజులు గడిచాయి.

'ముత్యాల ముగ్గు' సినిమాకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంస్థలు బహుమతులనిచ్చినట్లే, నా శ్రీమతి కూడా ఓ జూనియర్‌ని బహుమతిగా ఇవ్వటంతో ఆ జ్ఞాపకాల తాలూకు మధనం అదృశ్యమై, అదృశ్యంపై క్రమంగా తెరవాలింది